# ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

# సంగ్రహం

73వ రాజ్యాంగ సవరణ చట్టము మత్స్యశాఖకు సంబంధించిన అధికారాలు, బాధ్యతలను పంచాయితీరాజ్ సంస్థలకు బదలాయింపు - ఉత్తర్వులు జారీ

**పశుసంవర్ధకశాఖ, డైరీ డెవలప్‌మెంట్ & మత్స్యశాఖ (ఫిష్ -II)**

**జి.ఓ.ఎమ్.ఎస్ నెం.105** **తేది: 31.12.07.**

1. జి.ఓ.ఎమ్.ఎస్.నెం.22, పశుసంవర్ధకశాఖ, డైరీ డెవలప్‌మెంట్ & మత్స్యశాఖ (ఫిష్ -II), తేది:22.3.2003
2. జి.ఓ.ఎమ్.ఎస్.నెం.10, పశుసంవర్ధకశాఖ, డైరీ డెవలప్‌మెంట్ & మత్స్యశాఖ (ఫిష్ -II) తేది:27.2.2004
3. జి.ఓ.ఎమ్.ఎస్.నెం.776, పశుసంవర్ధకశాఖ, డైరీ డెవలప్‌మెంట్ & మత్స్యశాఖ (ఫిష్ -II), తేది:31.12.1990
4. జి.ఓ.ఎమ్.ఎస్.నెం.6750, పంచాయితీరాజ్ & గ్రామీణాభివృద్ధిశాఖ ( ఎమ్‌డిఎల్ఎస్ - I) తేది:27.10.2005
5. మత్స్యశాఖ కమీషనర్ నుండి, హైదరాబాద్, ఎల్ ఆర్.నెం.15488/బి1/2003, తేది:12.12.2007

**ఉత్తర్వు:**

గ్రామీణ ప్రాంతాలలో వుండే లక్షలాది ప్రజల అవసరాలను తీర్చడానికి దోహదం చేసే విధంగా పంచాయితీరాజ్ సంస్థలను పునరుజ్జీవనం, బలోపేతం చేయుటకు 73వ రాజ్యాంగ చట్టం నిర్దేశిస్తుంది. ఈ లక్ష్యసిద్ధికై 73వ రాజ్యాంగ సవరణ చట్టం అధికారాలను, బాధ్యతలను పంచాయితీరాజ్ సంస్థలకు బదలాయించే వీలు కల్గిస్తుంది. దీని ద్వారా ఇవి స్వయం పరిపాలక స్ధానిక సంస్థలుగా ఈ క్రింది విషయాలలో పని చేయగలుగుతాయి.

ఎ) సామాజిక న్యాయం, ఆర్థికాభివృద్ధిల కొరకు ప్రణాళికల రచన

బి) 11వ షెడ్యూలులో పొందు పరచిన అంశాలకు సంబంధించిన ఆర్థికాభివృద్ధి మరియు సామాజిక న్యాయం కొరకు ఉద్దేశించిన పథకాల అమలు

2) రాజ్యాంగంలోని స్ఫూర్తిని ప్రతిబింబించే విధంగా ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ 1994 చట్టం చేయబడింది (1994 సం॥లోని 13వ చట్టం). పంచాయితీరాజ్ సంస్థలకు అధికారాలను బదిలీ చేసే బ్లూ ప్రింట్ ప్రణాళిక చేయుటకై భారత ప్రభుత్వ పంచాయితీరాజ్ మంత్రిత్వశాఖ 7 రౌండ్ టేబుల్ సమావేశాలను

ఏర్పాటు చేసింది.  ఈ సందర్భంలో ప్రప్రథమంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సబ్‌సిడియారిటి సూత్రం క్రింద పంచాయితీరాజ్ సంస్థలకు బదలాయించవలసిన 10 ప్రధాన శాఖలకు సంబంధించిన అంశాలను ఆయా సంస్థలు నిర్వహించు విధుల ఆధారంగా గుర్తించింది.

3) సంబంధితశాఖల ప్రస్తుత వ్యవస్థ పని తీరును సమీక్షించుటకు మరియు యాక్టివిటిమ్యాపింగ్ ఆధారంగా పంచాయితీరాజ్ సంస్థలకు బదిలీ చేయవలసిన అధికారాలు, విధులు,బాధ్యతలకు సంబంధించి ప్రతిపాదనలు తయారు చేయుటకు పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధిశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన ఒక టాస్క్‌ఫోర్స్‌ను కూడా ప్రభుత్వం ఏర్పాటుచేసింది.

టాస్క్‌ఫోర్స్ కమిటీవారి సిఫార్సులను పరిశీలించుటకై మంత్రులతో కూడిన ఒక ఉపసంఘాన్ని కూడా ఏర్పాటుచేసింది.  ఈ మంత్రివర్గ ఉపసంఘం టాస్క్‌ఫోర్సు కమిటీ చేసిన సిఫారసులను ఆమోదించినది.

**<u>బదిలీచేయవలసిన అంశాలు:</u>**

4) టాస్క్‌ఫోర్స్ సిఫారుసులను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత పై సూచనలోని జి.ఓ 1 మరియు 2 లోని ఉత్తర్వులను రద్దుచేయుచూ మత్స్యశాఖకు సంబంధించి క్రింది అంశాలను పంచాయితీరాజ్ సంస్థలకు బదలాయించుతూ ప్రభుత్వం చర్య తీసుకొన్నది.

ఎ) లబ్ధిదారుల ప్రధానమైన పథకములు

బి) మత్స్యకారుల సంక్షేమ పథకాల అమలు

ప్రభుత్వ ఉత్తర్వులు 3 లో సూచించిన ప్రకారం చెరవులు, రిజర్వాయర్లలో చేపలు పట్టు హక్కుల వేలములో వచ్చిన ఆదాయాన్ని క్రింది విదముగా విభజించడమైనది.

గ్రామపంచాయితీలక - 30%

నీటి వినియోగదారుల సంఘాలకు - 50%

మత్స్యశాఖకు - 20%

పంచాయితీరాజ్ సంస్థలకు బదలాయించిన అంశాలకు సంబంధించి వార్షిక ప్రణాళికల తయారీ మరియు ఆమోదించడము పంచాయితీరాజ్ సంస్థలు చేపట్టాలి.  విభిన్న పంచాయితీరాజ్ సంస్థల మధ్య వీటి పంపిణీ అనుబందములో చూపబడింది.  (నిధులతో సహా)

**<u>నిధుల విడుదల:</u>**

5) మత్స్యశాఖ కమీషనర్ వారి పేరుపై ఆర్థికశాఖ వారు సంబంధిత శాఖాధిపతుల పేరుతో బడ్జెట్ జారీచేయు ఉత్తర్వులను పంపుతారు.  పంచాయితీరాజ్ సంస్థల కార్యకలాపాలకు అవసరమైన నిధులలో రాష్ట్ర ప్రభుత్వ వాటాను సంబంధిత పంచాయితీరాజ్ సంస్థల పి.డి అకౌంట్స్‌కు సర్దుబాటు చేస్తారు.  (జిల్లా పరిషత్, మండల పరిషత్, గ్రామ పంచాయితీ)  కేంద్ర ప్రభుత్వ వాటాను సంబంధిత జిల్లాస్థాయి పంచాయితీరాజ్

సంస్థల సేవింగ్స్ అకౌంట్‌లోనికి సర్దుబాటు చేయడం జరుగుతుంది. రాష్ట్ర స్థాయిలో ఈ నిధుల వినియోగం మత్స్య శాఖ కమీషనర్ వారి పర్యవేక్షణలో జరుగుతుంది. ఈ విధంగా పంచాయితీరాజ్ సంస్థలకు బదిలీ చేయబడిన కార్యక్రమ వివరాలు బడ్జెట్ హెడ్‌లు, వాటి స్పెషల్ కాంపొనెంట్‌ప్లాన్ మరియు ట్రైబల్ సబ్‌ప్లాన్ (ఎస్.సి.పి & టి.ఎస్.పి) లకు సంబంధించిన వివరాలు అనుబంధం '1' లో ఇవ్వడమైనది.

## అకౌంటింగ్ మరియు ఆడిటింగ్:

6) బదిలీ చేయబడిన నిధుల వినియోగం,జవాబుదారీతనం, ఆడిటింగ్, రికన్సిలియేషన్‌ను చేయించుట పంచాయితీరాజ్ సంస్థల బాధ్యత.

మత్స్యశాఖ కమీషనర్ వారికి నిధుల వినియోగానికి సంబంధించిన వినియోగపత్రమును పంచాయితీరాజ్ సంస్థలు సమర్పించాలి. బదిలీ చేయబడిన అంశాలకు సంబంధించిన నిధుల అకౌంట్‌ల నిర్వహణ, వగైరా అన్నీ కూడా ఈ క్రింద తెలిపిన ప్రభుత్వ ఉత్తర్వు ప్రకారం తయారుచేసుకోవాలి. ( G.O.Ms.No172 PR&RD (Accounts.1) Dept, dt: 16.05.05 A.P Academy of Rural Development)

## సామర్థ్యం పెంపుదల:

7) పంచాయితీరాజ్ సంస్థలు నిర్వహించవలసిన ఈ రకమైన అకౌంట్‌ల నిర్వహణ & ఆడిటింగ్ రీకన్సీలియేషన్ మొదలైన అన్ని అంశాలకు సంబంధించిన సామర్థ్య పెంపుదల బాధ్యతను ఎపి.అకాడమి ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ (అపార్డు) చేపడుతుంది.

8) పంచాయితీరాజ్ సంస్థలకు బదిలీ చేయబడిన కార్యక్రమాలకు సంబంధించి అవసరమైన శిక్షణ సామాగ్రి తయారు చేయుటను కమీషనర్ ఫిషరీస్ వారు ఏర్పాటు చేసి అపార్డ్ కమీషనర్ వారి సమన్వయంతో పంచాయితీరాజ్ సంస్థలను ఆయా రంగాలలో బలోపేతము చేయుటకు చర్యలు చేపడతారు.

10) అనుబంధం '2' లో చూపిన విధంగా బదిలీ అయిన అన్నీ అంశాలకు సంబంధించిన వివరాలను వాటిని అమలుచేసే ఉద్యోగులు సంబంధింత పంచాయితీరాజ్ సంస్థలకు నివేదికలు పంపించవలెను.

## సాధారణ సూచనలు:

11) లబ్దిదారులకు, సర్వీస్ శాఖలకు మధ్య మెరుగైన సమన్వయం సంబంధాలను పెంపొందించుటకు సేవల సమర్థంగా అందుబాటులో ఉంచుటకు కీలకమైన లోటుపాట్లను భర్తీ చేయుటకు పంచాయితీరాజ్ సంస్థలు కృషి చేయాలి.

12) అమలులో ఉన్న అన్ని సూచనలను, ఉత్తర్వులను తెలుగులో తర్జుమా చేసి ఎన్నికైన ప్రతినిధులకు పంపిణీ చేయాలి.

13) గ్రామీణాభివృద్ధి కమీషనర్ వారు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవలసిందిగా కోరడమైనది.

14) ఈ ప్రభుత్వ ఉత్తర్వులకు సంబంధించిన ప్రతిని ఇంటర్‌నెట్‌లో ఉంచడమైనది. దానిని **www.rd.ap.gov.in** లో చూడవచ్చును.

(ఆంధ్రప్రదేశ్ గవర్నర్ వారి ఉత్తర్వు ప్రకారం)

డా. ప్రియదర్శిని దాస్
ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి

- మత్స్యశాఖ కమీషనర్, హైదరాబాద్

కాపి టు:

- ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, ఆర్థిక శాఖ
- ప్రభుత్వ ప్రిన్సిపల్ కార్యదర్శి, పంచాయితీరాజ్ శాఖ
- జిల్లా కలెక్టర్‌లకు
- పి.ఎస్ టు ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, (పశుసంవర్ధక, డైరీ డెవలప్‌మెంట్ & మత్స్యశాఖ)
- ఓ.ఎస్.డి టు మినిస్టర్(పశుసంవర్ధక, డైరీ డెవలప్‌మెంట్ & మత్స్యశాఖ)
- పశుసంవర్ధక, డైరీ డెవలప్‌మెంట్ & మత్స్యశాఖ (డివై - । )
- కమీషనర్, ప్రింటింగ్, స్టేషనరీ, స్టోర్స్, చంచల్‌గూడ, హైదరాబాద్ ( ఈ శాఖ నుండి ఈ జీవో 500 కాఫీల ముద్రణ & పంపిణీ)

కాఫి:

- సెక్రటేరియట్‌లోని అన్ని శాఖలకు
- సాధారణ పరిపాలనాశాఖ ( మంత్రిమండల)
- ఆర్థికశాఖ ( PR&RD)
- ప్రైవేట్‌కార్యదర్శి టు ప్రిన్సిపల్ కార్యదర్శి టు ముఖ్యమంత్రి
- ప్రైవేట్‌కార్యదర్శి టు రాష్ట్ర మంత్రులు
- ప్రైవేట్‌కార్యదర్శి టు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి
- ప్రైవేట్‌కార్యదర్శి టు ఆ.ప్ర ప్రభుత్వాదీన కార్యదర్శి, పంచాయితీరాజ్ & గ్రామీణాభివృదిశాఖ
- ప్రైవేట్‌కార్యదర్శి టు ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ, (RD), పంచాయితీరాజ్ & గ్రామీణాభివృదిశాఖ
- ప్రైవేట్‌కార్యదర్శి టు ఆ.ప్ర ప్రభుత్వ కార్యదర్శి ( ), పంచాయితీరాజ్ & గ్రామీణాభివృదిశాఖ
- పి ఆర్ & ఆర్ డి (మండల్-1/సాధారణ/ఓ పి-1) శాఖ
- ఎస్ ఎఫ్ / ఎస్ సి ఎస్